## ⁖ ధనుర్మాసోత్సవమ్ ⁖ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁖

⁘ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 03.01.2022 ⁘

⁘ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⁘

⁘ గానం : శ్రీమతి బి. చిన్నమ్మ దేవి బృందం, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల, తి.తి.దే. ⁘

**01.** పల్లవి :

నోరువిప్పి ఒక మాటాడరాదా । నీరజాక్ష నీ కిది తగునా ।
చారుతరమణి సౌధమునందు । మెరుగులీను మృదు పర్యంకము నుండి ॥
॥ నోరువిప్పి ॥

**02.** చరణం :

జిలిబిలి నవ్వుల సింగారముతో । లలితగంధ సమ్మిళితాలకయగు ।
నీళాస్తనగిరి నిదురించితివో । అలయిక దీరగ హరి శ్రీకృష్ణా ॥
॥ నోరువిప్పి ॥

**03.** చరణం :

కాటుక కన్నుల కాంతిని నాథుని । తటుకున వశపరచుకొని ఓ దేవి ।
విడువవొక క్షణము ఏమాశ్చర్యము । చాలును లెమ్మా శౌరిని ఇమ్మా ॥
॥ నోరువిప్పి ॥

\- \- \-